హలో...

నా పేరు హరిశంకర్ పాండే. జనాలు నన్ను 'హీరో' అని అంటారు. అలాని నా ముద్దు పేరు హీరో కాదు. నా ఖాతాదార్లు నన్నలా పిలుస్తారు. అంతే. నాకు ఏడేళ్ళు.

రాత్రి బాగా పొద్దుపోయిందని తెలుసు. నాకు జరిగిన ప్రమాదంలో మోకాలికి దెబ్బ తగిలి చాలా నొప్పిగా ఉంది. అందుకని నిద్ర రాక, ఇంకా మేల్కొనే ఉన్నాను. అయినా పర్వాలేదు. నేను పైన నక్షత్రాలను చూస్తున్నాను. వాటిని లెక్కబెట్టలేము. నా జీవితంలో 'పల్లీలు' తప్ప, వేరేవి ఏవీ 'బోలెడు' లేవు.

పల్లీలంటే గుర్తొచ్చింది. నేను నా పని గురించి మీకు చెప్పలేదు కదూ. సరే చెప్తాను.

# పల్లీ... సార్... పల్లీ

ఆంగ్ల మూలం : శంతను ధంకర్

అనువాదం : కొల్లూరి సోమశంకర్

అనువాదకథ


నేను నవీ ముంబయిలోని వాశి హైవే దగ్గర 'సెంటర్ వన్' అనే పెద్ద కొట్టు (దానిని మాల్ అంటారని అక్బర్ బాబాయి చెప్పాడు) దగ్గర పల్లీలు అమ్ముతాను. నేను వేయించిన పల్లీలు అమ్ముతాను. నిజం చెప్పద్దూ, అవి చాలా బావుంటాయి. ఈ రోడ్డుమీదుండే బ్రాందీ కొట్టు దగ్గర ఓ చిన్న బడ్డీ కొట్టులాంటిది ఏర్పాటు చేసుకుంటే బాగుండునని నాకనిపిస్తుంది. ఎందుకంటే జనాలు తాగేటప్పుడు పల్లీలు తింటారు (ఇది కూడ అక్బర్ బాబాయే చెప్పాడు). అప్పుడు నాకు పల్లీల బుట్టని భుజాన మోసుకుని తిరగాల్సిన అవసరం ఉండదు. కానీ ఈ కోరిక తీరనే లేదు.

ఓ... మీకు నా కుటుంబం గురించి చెప్పనే లేదు కదూ. మా అమ్మా నాన్న బీహార్‌లోని ఓ కుగ్రామంలో ఉంటారు. నేనేమో ఇక్కడ మా ఊరికే చెందిన చెప్పులు కుట్టే అక్బర్ బాబాయి తో కలిసి ఉంటున్నాను. బాబాయికి అమీనా అనే కూతురు ఉంది. తను నాకు మంచి స్నేహితురాలు. నేను అమీనా బాబాయి ముగ్గురం, ఎం.ఐ.డి.సి. పారిశ్రామికవాడని కలిపే వంతెన కింద ఉంటాం. ఆ ప్రాంతంలో చాలా ఆఫీసులు న్నాయి. అలాగే హోటళ్ళు కూడ. అందుకని నేను అక్కడ పల్లీలు అమ్మను.

ఈరోజు శుక్రవారం. శుక్రవారాలు నాకు బలే గిరాకీ! వారాంతపు సెలవలని హాయిగా గడపడం కోసం లోనావాలా, ఖండాలా, పూనే వంటి ప్రదేశాలకు వెళ్ళేవాళ్ళు ఈ హైవేపైనే బస్సులు ఎక్కుతారు. నేను ఎక్కువ మందికి పల్లీలు అమ్మి నా ఆదాయం పెంచుకుంటాను. ఓసారి తమాషా జరిగింది. మీకది చెప్తాను. ఒకాయన రోడ్డు మీద నిలుచుని ఉన్నాడు. బహుశా బస్ కోసం ఎదురుచూస్తున్నాడేమో. ఆయనకి రెండు రూపాయల పల్లీలు అమ్మాను.



నా మోకాలు పెచ్చు రేగిపోయి, రక్తం కారడం చూసి నాకు ఏడుపొచ్చింది. నేను నాకు తగిలిన దెబ్బ వల్ల ఏడ్చానని అనుకోకండి. నేను చాలా ధైర్యవంతుడిని. డబ్బులు పోయినందుకే నా బాధంతా!
నేను కాలు జారి ఓ రాయి మీద పడిపోయానని అందరికీ చెప్పాను.
కానీ అమీనా మాత్రం నమ్మలేదు.
నిజం చెప్పేదాక వదలలేదు. నేను జరిగినదంతా చెప్పాను.
నా ధైర్యాన్ని మెచ్చుకుంది.
నాకు సంతోషమనిపించింది.



కథా నిలయం

కాసేపయ్యాక మళ్ళీ ఆయన్నే 'సార్, పల్లీ కావాలా?' అని అడిగాను. మరుక్షణంలోనే గుర్తొచ్చింది- కొంతసేపటి క్రితమే ఆయనకి పల్లీలు అమ్మానని. నా తెలివి తక్కువతనానికి నాకే నవ్వొచ్చింది. ఆయన పల్లీలు వద్దని చెప్పి, నాకేసి అదోలా చూసాడు. నాకర్థం కాలేదు కానీ, ఆయన కళ్ళు ఏవో వింత భావాలని వ్యక్తం చేసాయి. నేనా కళ్ళని మర్చిపోలేకపోయాను. ఆయన చక్కటి నీలం రంగు చొక్కా వేసుకున్నాడు.

మీకో రహస్యం చెప్పాలి. నేను 'బూమర్‌మాన్'ని కలుసుకోవాలనుకుంటున్నాను. మీరు టి.వి.లో చూసే ఉంటారు- పిల్లలకి సాయపడుతూంటాడతను. పొడుగ్గా, గుండ్రటి ముఖంతో, గులాబీరంగు డిజైన్ ఉన్న నీలం రంగు బట్టలు వేసుకుంటాడతను. కొన్ని రాపర్లు సేకరిస్తే, బూమర్‌మాన్‌ని కలుసుకోవచ్చని టి.విలో చెప్పడం విన్నాను. కానీ రోజుకో బూమర్ కొనుక్కునేంత శక్తి నాకు లేదు. నా వ్యాపారం పెద్ద గొప్పగా ఏమీ లేదు. బూమర్‌మాన్ ఈ సెంటర్ వన్‌లోనే ఉంటాడేమో. ఎందుకంటే అతను లాంటి పొడుగాటి మనిషి ఉండడానికి పొడవైన భవనం కావాలి కదా! ఒకసారి ఆ భవనంలోకి వెళ్ళడానికి ప్రయత్నించాను. కానీ వాచ్‌మన్ తరిమేసాడు.

నేను వారానికో బూమర్ కొనుక్కుంటాను (బాబాయికీ విషయం చెప్పకండేం, డబ్బులు తగలేస్తున్నానని తిడతాడు). నేను రాపర్లని నా పెట్టెలో దాచుకుంటాను. అమీనా వాటిని లెక్కపెడుతుంది. తగినన్ని పోగవగానే నేను బూమర్‌మాన్‌ని కలుస్తాను. అమీనా నాకన్నా రెండేళ్ళు పెద్దది. తనకి లెక్కలు బాగా వచ్చు. మేమిద్దరం పనికి వెళ్ళేముందు కలిసి టిఫిన్ తింటాం. అమీనా సెక్టార్ 14లో పూలమ్ముతుంది. మేము పొద్దున్నే ఓ బన్ రొట్టి తింటాం. ఎండిపోయి గట్టిగా ఉన్న బన్‌లు అమీనాకి నచ్చవని నాకు తెలుసు. కొన్ని ఎంత గట్టివంటే వాటిని నమిలి మింగడం కూడ కష్టం! ఏదైనా ద్రవపదార్థంతో బన్‌ని సులువుగా తినగలుగుతాం. ఒక వారంపాటు నేను అమీనా కలిసి 'టీ'లో బన్ నంచుకుని తినడానికి నేను డబ్బులు దాస్తున్నాను. (దయచేసి ఈ విషయాన్ని అమీనాకి చెప్పకండి. ఆమెని నేను ఆశ్చర్యపరచాలనుకుంటున్నాను.)

అరే, నా సోదంతా వింటూ మీరు కూడ మేలుకునే ఉన్నారే? పోన్లెండి. ఇంకొన్ని విషయాలు చెబుతాను. నేను పెద్దయ్యాక బూమర్‌మాన్‌కి బంటుగా ఉంటాను. ఒక్కోసారి అంత పెద్ద వీరుడికి కూడ సహాయం అవసరమవుతుంది. నిన్న రాత్రి నాకో కల వచ్చింది. కొంతమంది వెధవలు నా పల్లీబుట్టని ఎత్తుకు పోతున్నారు. నేను వాళ్ళని పట్టుకోడానికి వెంటబడ్డాను. ఇంతలో హఠాత్తుగా కళ్ళు చెదిరే వెలుగొచ్చింది. బూమర్‌మాన్ ప్రత్యక్షమై, తన పెద్ద చేతులతో ఆ దొంగలని పట్టుకుని నా పల్లీల బుట్టని నాకిప్పించాడు. పైగా నా ధైర్యాన్ని మెచ్చుకున్నాడు. సరే, ఈ సుత్తంతా మీకెందుకు, వదిలేద్దాం. ఈరోజు నాకు ప్రమాదం జరిగిందని చెప్పా కదా. ఈ దుర్ఘటన నేను పని నుంచి ఇంటికొస్తుంటే జరిగింది. రేపు శనివారం కదాని నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకంటే పల్లీలు టోకుగా కొనడానికి బాబాయితో కలిసి చర్చ్‌గేట్‌కి వెళ్ళాలి. లోకల్ రైలులో ప్రయాణించడం నాకు చాలా ఇష్టం. రద్దీగా ఉండే రైల్లో ఎక్కడానికి మేము జనాల్ని తోసుకోవాలి. చాలాసార్లు కనీసం సరిగ్గా నిలబడడానికి కూడ చోటు ఉండదు. ముంబయి నగరం అందరికీ సమయం విలువ తెలుపుతుందని బాబాయి నాతో అన్నాడు. అది నాకర్థం కాలేదు. బహుశా ముంబయిలో చేతివాచీలు బాగా ఖరీదని అంటున్నాడేమోనని అనుకున్నాను (అయినా ఖరీదైన చేతి వాచీలకీ, లోకల్ రైలుకి ఏం సంబంధం?)

ఈ పూట నా పని పూర్తి చేసుకుని, ఉత్సాహంగా ఉన్నాను. పల్లీలు బాగా అమ్ముడుపోయాయి. రోజుకన్నా ఓ పది రూపాయలు ఎక్కువే వచ్చింది. ఈ అదనపు ఆదాయంతో నేను చేద్దామనుకున్న పన్లని ఒకసారి గుర్తు చేసుకున్నాను.

1) అమీనా 'టీ' నిధి కోసం - రెండు రూపాయలు దాచాలి.
2) సినిమా నిధి కోసం - మూడు రూపాయలు దాచాలి.
3) అక్బర్ బాబాయికి - మూడు రూపాయలు ఇవ్వాలి.
4) రహస్య నిధికి - రెండు రూపాయలు దాచాలి.

ఈ లెక్కని చేయడానికి నాకు చాలాసేపే పట్టింది. నేను లెక్కలు అంత బాగా చెయ్యలేను. అక్కడికీ అమీనా నాకు నేర్పుతోంది. తొందరలోనే నేను కూడ లెక్కలు బాగా నేర్చేసుకుంటాను.

ఏంటి 'సినిమా నిధి' అంటే ఏంటని అడుగుతున్నారా? చెప్తాను. ఖైర్నాలో ఓ చిన్న వీడియో- థియేటర్ ఉంది. అందులో

హిందీ సినిమాలు వేస్తుంటారు. నాకవి బాగా నచ్చుతాయి. కొన్నిసార్లు ముంబయిలో వానలు విపరీతంగా కురుస్తాయి. అటువంటప్పుడు పల్లీలు అమ్మడం కష్టం! పైగా వానకి పల్లీలు చెమ్మగిల్లుతాయి. ఆ రోజులలో నేను ఓ టీ కొట్లో పని చేస్తాను. టీ ఇవ్వడం అయిపోయాక, సినిమాలు చూస్తాను. క్రిందటి వానాకాలంలో మిథున్ చక్రవర్తిది 'ట్రక్ డ్రైవర్ సూరజ్' అనే సినిమా చూసాను. ఎంతో బావుందది. పాటలు, ఫైట్లు చాలా బావున్నాయి. సంజయ్‌దత్ సినిమా 'ఖల్‌నాయక్' కూడ చూసాను. మాధురీదీక్షిత్ అందంగా ఉంది. నిజానికి నా ఫేవరెట్ హీరో షారుఖ్ ఖాన్(కానీ ఆయన విలన్‌గా వేసిన బాజీగర్ నాకు నచ్చలేదు. మంచి విలన్ అయినా కూడా). కొత్త హీరో హృతిక్‌రోషన్ కూడ బాగా చేస్తున్నాడని విన్నాను. కానీ ఆయన సినిమాలేవీ నేను చూడలేదు. ఆయన కొత్త సినిమా 'ధూమ్-2' అని మాత్రం తెలుసు.

చూసారా, మన మాటలు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్ళాయో! నా మోకాలికి దెబ్బ ఎలా తగిలిందో చెప్పాలనుకుంటున్నాను. ఏంటి? 'రహస్య నిధి' అంటే ఏంటా? అన్నీ అడిగేస్తే ఎలాగండీ బాబు? బూమర్‌మాన్‌ని కలుసుకున్నప్పుడు, కొత్త బట్టలు వేసుకోవాలనుకుంటున్నాను. హైవే మీద నీలం రంగు చొక్కా వేసుకుని బస్ కోసం ఎదురుచూస్తూ నిలుచున్నాడే, ఆయన వేసుకున్న నీలం రంగు చొక్కాలాంటిదే కొనుక్కోవాలి. దాని కోసం కొంత డబ్బు దాస్తున్నాను.

సరే, నాకు ఈ రోజు జరిగిన ప్రమాదం గురించి మాట్లాడుకుందాం. నేను ఈ రోజు అదనంగా సంపాదించిన రెండు ఐదు రూపాయల బిళ్ళలతో ఉత్సాహంగా ఉన్నాను. ఇంటికి వస్తుండగా, సెక్టారు-7 దగ్గరకి వచ్చేసరికి అత్యవసరంగా 'ఒకటి'కి వెళ్ళాల్సి వచ్చింది. ఓ పెద్ద అపార్టుమెంటు వెనక్కి వెళ్ళాను. కొన్ని క్షణాల లోనే వాచ్‌మాన్ నా వైపుకి పరిగెత్తుకురావడం కనిపించింది. అతనా అపార్టుమెంటు వాచ్‌మానే అయ్యుంటాడు. భారీ కాయంతో, పెద్ద మీసాలతో, చేతిలో కర్రతో భయంకరంగా ఉన్నాడతను. అతను నన్ను వెంబడించడంతో పరుగందుకున్నాను. మామూలుగా ఐతే నేను వేగంగానే పరిగెడతాను. కానీ అప్పుడు భుజాల మీద పల్లీల బుట్ట ఉండడంతో పరుగు కాస్త నెమ్మదిగా ఉంది. అయినా వీలైనంత వేగంగానే పరిగెత్తాను. ఒకచోట కాలు మడతబడి, కింద పడిపోయాను. రెండు ఐదు రూపాయల బిళ్ళలు కాలవలో పడిపోయాయి. గబగబా పైకి లేచి, నన్ను ఆ వాచ్‌మాన్ ఇంకా వెంటాడుతున్నాడేమోనని చూసాను. అదృష్టవశాత్తు ఆ లావుపాటి వాచ్‌మాన్ నన్ను పట్టుకునే ప్రయత్నాన్ని మానుకున్నాడు. నా పది రూపాయలు పోయినందుకు నాకు బాధేసింది. నా మోకాలు పెచ్చు రేగిపోయి, రక్తం కారడం చూసి నాకు ఏడుపొచ్చింది. నేను నాకు తగిలిన దెబ్బ వల్ల ఏడ్చానని అనుకోకండి. నేను ఛాలా ధైర్యవంతుడిని. డబ్బులు పోయినందుకే నా బాధంతా!

సరే, బై! ఆగండాగండి. మీ పేరేంటి? ముందే అడగనందుకు ఏమీ అనుకోకండి. కొంచెం నీడలోంచి బయటకు రండి. నాకు మీ ముఖం చూడాలని ఉంది. ఓ... మీరా... మీ నీలం రంగు చొక్కా చూసి గుర్తుపట్టాను. బావుంది! నేను మీకు పల్లీలు రెండుసార్లు అమ్మడానికి ప్రయత్నించాను కదూ. మీరు బస్ కోసం ఎదురు చూసారుగా?

నేను కాలు జారి ఓ రాయి మీద పడిపోయానని అందరికీ చెప్పాను. కానీ అమీనా మాత్రం నమ్మలేదు. నిజం చెప్పేదాక వదలలేదు. నేను జరిగినదంతా చెప్పాను. నా ధైర్యాన్ని మెచ్చుకుంది. నాకు సంతోషమనిపించింది.

ఈ శుక్రవారం పోతే పోయింది. మళ్ళీ బోలెడు శుక్రవారాలు వస్తాయి. పైగా వచ్చేది పండగల కాలం. అంటే చాలామంది వాళ్ళ ఊర్లకి వెళ్ళడానికి హైవే వద్దకి వస్తారు. నా అమ్మకాలు రెట్టింపు కావచ్చు!! అప్పుడు నా దగ్గర చాలా రూపాయలుంటాయి. బూమర్లు కావల్సినన్ని కొనుక్కుని, బూమర్‌మాన్‌ని కలుసుకుంటాను. అప్పుడు 'సెంటర్ వన్' లోకి నన్ను, అమీనాని వాచ్‌మాన్ పంపిస్తాడు. కానీ అక్కడ చక్కటి బన్- టీ దొరుకుతాయో లేదో నాకు తెలియదు. ఇవీ ఈరోజు జరిగిన విషయాలు. పండగలొస్తే బాగుండు, ఇంకొన్ని పల్లీలు అమ్ముకోవచ్చు. మీరు కనక ముంబయి వస్తే, వాశి దగ్గర ఆగి నా పల్లీలు కొనండే.

సరే, బై! ఆగండాగండి. మీ పేరేంటి? ముందే అడగనందుకు ఏమీ అనుకోకండి. కొంచెం నీడలోంచి బయటకు రండి. నాకు మీ ముఖం చూడాలని ఉంది. ఓ... మీరా... మీ నీలం రంగు చొక్కా చూసి గుర్తుపట్టాను. బావుంది! నేను మీకు పల్లీలు రెండుసార్లు అమ్మడానికి ప్రయత్నించాను కదూ. మీరు బస్ కోసం ఎదురుచూసారుగా? ముంబయి దాటి వెళ్ళలేదా? ఓహో... బస్ రద్దయ్యిందా? ఇంతకీ మీ పేరేంటి సార్?

శం-త-ను శంతను. భలే మంచి పేరు. మహాభారతంలో రాజుగారి పేరు కదండీ. మా అమ్మ పాండవుల, కౌరవుల కథలు చెప్పేది. ఇక్కడికి ఎందుకు వచ్చారు సార్? చాలా ఆలస్యమైంది కదా! నాకేమైనా చెప్పాలా? చెప్పండి మరి... ఏంటి? నేను చాలా ధైర్యస్తుడినా? కాదండీ బాబు. బూమర్‌మాన్ అసలైన ధైర్యస్తుడు. ఇంకా నా నేపాలీ దోస్తు షుజుకి కూడ అసలు భయం లేదు. వాడో చైనీస్ హోటల్‌లో పని చేస్తాడు. చాకు ఎలా ఉపయోగించాలో వాడికి బాగా తెలుసు. ధైర్యమంటే వాడిది. ఏంటి? చదువా? నేను చదువుకోడం లేదు సార్. మాది చాలా పెద్ద కుటుంబం. అందరికీ నేనే ఆధారం. మరి అందరికీ చదువుకునే అవకాశం లేదు. నేను ఇంటికి పంపే డబ్బులతోనే మా తమ్ముడు చదువుకుంటున్నాడు. ఏంటి సార్? ముఠాలా? మాకెలాంటి గ్యాంగులు లేవు సార్. మేము కష్టపడి పని చేసి పొట్టపోసుకుంటున్నాం. ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ఎవరి కటౌట్ ఉంది సార్? మాధురీ దీక్షిత్‌దేనా? లేదు సార్! మాకెలాంటి గ్యాంగు లేదు. నాకెవరూ బాసూ లేడు. ముంబయిలో బిచ్చగాళ్ళకే గ్యాంగులుంటాయి. నేను బిచ్చగాడిని కాను.



ఏమంటున్నారు సార్? పల్లీలు కావాలా? ఎన్ని పాకెట్లు ఇవ్వను? ఐదా? పది రూపాయలవుతాయి. థాంక్యూ సార్! ఎందుకు సార్ నాకు సెల్యూట్ చేస్తున్నారు? మీరు పోలీసా? ఆగండాగండి. సరే సార్. ఉంటాను.

హలో...

ఈయన ఎవరో మీకు తెలుసా? నాకు హైవే మీద కలిసారు. ఆయన గురించి నాకు కొంచెం తెలుసు. కాదు కాదు, ఆయన ముఖం మాత్రమే తెలుసు. ఆయన గురించి మీకేమైనా తెలిస్తే నాకు చెప్పరూ...

సరే! ఇంక నిద్ర పోవాలి. రేపొద్దున్న బాబాయితో కలిసి చర్చ్‌గేట్ వెళ్ళాలి. శుభ రాత్రి...